నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 07 జులై 2024 | www.navatelangana.com

రైస్ మిల్లును తనిఖీ చేసిన అధికారులు



నవతెలంగాణ-మర్కుక్

టాస్క్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పౌర సరఫరాల అధికారులు రైస్ మిల్లులో శనివారం తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామ శివారులో గల హనుమాన్ మోడరన్ రైస్ మిల్, రైస్ మిల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



మిల్లుల్లో నిల్వలు చూసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంగారెడ్డి అధికారి వనజాత, డీటీసీఎస్ సంగారెడ్డి సాయిరవి ,డీటీసీస్ సిద్దిపేట స్వామి, బాలు నాయక్ మర్కుక్ తహశీల్దారు ఆరిఫా, మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఆర్ఐ నర్సింలు, మిల్లు నిర్వహకులు బాల నారాయణ, కృష్ణమూర్తి, తదితరులున్నారు.

ఉపాధ్యాయుడుగా మారి పాఠాలు బోధించిన కలెక్టర్



నవ తెలంగాణ - నర్సాపూర్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గణిత ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించి అందరిని ఆశ్చర్యపరిచారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యా యుడిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాడు.

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఘన నివాళ్లు



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రకాష్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. నివాళి అర్పించిన వారిలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా కార్యక్రమాల ఇన్చార్జి అడెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావుకుల్కర్ణి, మాణిక్ రావు, కోల్యార్ రాజశేఖర్ రెడ్డి, రాజేశ్వరరావు దేశ్పాండే, ఉపాధ్యక్షులు వెంకట్ నర్సింహారెడ్డి, చర్యల రాములు, జిల్లా ఫోక్స్ పర్సన్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఫీల్డ్ ఆఫీసర్‌కు సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేరాచౌరస్తాలో గల యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ దీపికా సంగారెడ్డి బ్రాంచికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం ఐకెపి సిబ్బంది, బ్యాంకు సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకులో గత మూ డేళ్లగా మహిళా సంఘాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వంశీ గుండే,ఏపీఎం బాగయ్య, క్యాషియర్ దత్తు, క్లర్క్ రాకేష్, సీసీలు మోహన్, శివయ్య నాగమణి, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో గలప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఇంటి నుంచి కళాశాల వెళ్తున్నారా లేదా అని నెలలో ఒక్కసారైనా కళాశాలను సందర్శించాలనితల్లిదండ్రులకు సూచించారు. అలాగే ఇంటి వద్ద చదువుపై విద్యార్థులు శ్రద్ధ చూపే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సిద్దారెడ్డి, అబ్బయ్య ఉదయ్? ప్రసాద్, మారుతి, రమేష్, సంజయ్, రవి, సిహెచ్ రవి, రాచన్న, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని 20 వ వార్డు కౌన్సిలర్ రియాజ్ అన్నారు. పట్టణంలోని 20 వార్డులో గల 6 నెంబర్ ఉర్దూ మీడియం పాఠశాలలో కౌన్సిలర్ రియాజ్ ప్రోత్సాహంతో విద్యార్థులకు బుక్స్, పెన్నులు, ఎగ్జామ్స్ ప్యాడ్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరికృష్ణ, అత్తు ఇమామ్, సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, షాబుద్దీన్, జుబేర్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినిని సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ



నవ తెలంగాణ-కొండపాక

లకుడారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన నాగపురి అనూష బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్ బీఆర్ఎస్ నాయకులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు రాదని అనూష నిరూపించిందన్నారు. వారి కుటుంబం పేద కుటుంబం అయినప్పటికీ చదువులలో ప్రతిభ కనబరిచి త్రిబుల్ ఐటీలో సీటు సంపాదించిందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మరింత మెరుగ్గా రాణించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు స్వామి, కర్ణాకర్, మల్లేశం, బిక్షపతి, సంతోష్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

అసమానతల అంతానికి ఐక్యంగా పోరాడాలి

- కులవివక్ష, పేదరికం ఉన్నంతవరకు రిజర్వేషన్‌లు ఉండాలి
- ఆధిపత్య సంస్కృతిని రూపుమాపాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు
- కేవీపీఎస్ జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ సంగారెడ్డి

కుల వివక్ష, అంటరానితనం, పేదరిక నిర్మూలన జరిగే వరకు రిజర్వేషన్లు యథావిధిగా కొనసాగాలని.. అన్ని రకాల అసమానతలను అంతం చేసే సామాజిక న్యాయ పోరా టంలో అందరూ భాగస్వాములు కావాలని, ఐక్యంగా ఉద్య మించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కేవలకిషన్ భవన్‌లో కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను కేవీ పీఎస్ జెండా ఎగరవేసి శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం కుల సమస్య పరిష్కార మార్గాలు అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు. ఈ తరగతులకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ సంద ర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. 77 ఏండ్ల స్వాతంత్రం 74 ఏళ్ల భారత రాజ్యాంగం తర్వాత కూడా కుల వివక్ష, అంటరానితనం చాపకింద నీరులా విస్తరిస్తున్నద న్నారు. ఆర్థిక అసమానతలు తొలగిపోకుండా కులవివక్ష, అంటరానితనం రూపుమాపడం సాధ్యం కాదన్నారు. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో అట్టడుగు ప్రజలకు అన్ని రకాల అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక న్యా యాన్ని సాధించాలన్నారు. నేటి పాలకులు ఎన్నికల సంద ర్భంలో ఇస్తున్న భూటకపు వాగ్దానాలు పేదల బతుకులను సమూలంగా మార్చు చేయలేవన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ చెప్పినట్టుగా భూమి జాతీయకరణ, పరిశ్రమల్లో కార్మికు లకు యాజమాన్య వాటా హక్కుకోసం పోరాడాలన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయడానికి బీజేపీ పరోక్షంగా ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతూ.. సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నదని మండిపడ్డారు. రాజ్యాంగం రద్దుకు బీజేపీ సర్కార్ చేస్తున్న ప్రయత్నాల ప్రమాదం నేటికీ పొంచి ఉందన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లను రక్షించుకోకపోతే దేశంలో మెజారిటీ ప్రజలు అన్ని రకాల అసమానతలు అనుభవించాల్సి వస్తుందన్నారు. విద్యా, ఉపాధి అవకా శాలు కల్పించకుండా మతాలు, కులాలు, దేవుళ్ళు వంటి విషయాలను రాజకీయాలతో ముడిపెట్టి తమ పబ్బం గడిపేస్తున్నారని విమర్శించారు. మతంపేరుతో ప్రజలను మభ్యపెడు తున్నారని విమర్శించారు. ఆధిపత్యం, సాంస్కృతిక భావజాలం మెజారిటీ ప్రజలను ఏళ్ల తరబడి అణిచివేసిందన్నారు. శ్రమను, శ్రమ సంస్కృతిని గౌరవించే సమాజం రావాలన్నారు. మతోన్మాద శక్తులు ఆధిపత్య సంస్కృతికి అండగా నిలుస్తున్నాయని.. వాటిని రూపుమాప డానికి ప్రతీ ఒక్కరు ప్రయత్నించా లన్నారు. కుల నిర్మూలన కోసం కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. కుల సమస్య నేడు దేశ ఎదుర్కొం టున్న కీలక సమస్య అని.. అది క్యాన్సర్ ఎయిడ్స్ జబ్బుల కంటే ప్రమాదకరమైనదిగా మారిందన్నారు. నేడు చదువు కున్న విద్యార్థి, యువతరం, కులం గోడలను బద్దలు కొట్టి కుల రహిత సమాజం వైపుకు అడుగులు వేయాలన్నారు. తదన ంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లా డుతూ.. బీజేపీ 10 ఏండ్ల కాలంలో కాలంలో దళితులపైన దాడులు దౌర్జన్యాలు 300 రెట్లు పెరిగాయన్నారు. కాబట్టి బీజేపీ మతరాజకీయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి.. తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశ సమైక్యతా, సమగ్రతల కోసం నేటి తరం కృషి చేయాలన్నారు.ఈ తరగతుల్లో కేవీపీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సుభాష్, గంగా మణి, మల్లేష్, రాజు, ప్రవీణ్, దాసు, సంతోష్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, మైపాల్, విష్ణు, పెంటయ్య, సంజీవ్, జయ కుమార్, జయరాం, మహేష్, గంగారం, శ్రీని వాస్, బాబురావు,శ్రీకాంత్,కృష్ణ,రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వైద్యం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం

- జహీరాబాద్‌లో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాల్సిందే..
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం



నవతెలంగాణ-జహీరాబాద్

కార్మికుల వైద్యం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం హెచ్చరించారు. జహీరాబాద్ పట్టణంలో 50 పడకల ఈఎస్ఐ వైద్యశాలను ఏర్పాటు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బైక్ ర్యాలీ, ఆర్డీఓ ఆఫీస్ ముట్టడిలో పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంతం రోజురోజుకూ అభివృద్ధి చెందుతుందని, ప్రత్యేకించి పరిశ్రమలు, కార్మిక వర్గం పెరుగుతున్నదన్నారు. కాబట్టి స్థానికంగా కనీసం 50పడల ఈఎస్ఐ హాస్పిటల్ అవసరమన్నారు. ప్రభుత్వానికి కార్మికుల వైద్యంపై చిత్తశుద్ధి లేదన్నారు.



ఇప్పటికైనా తక్షణమే స్పందించాలని లేని యెడల సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో సుమారుగా మూడు వేల మంది ఈఎస్ఐ కార్డు హోల్డర్స్ ఉన్నారని.. వారి దగ్గరి నుంచి సుమారుగా రూ.23నుంచి 25లక్షలు ఈఎస్ఐ బోర్డుకు వెళుతున్నాయన్నారు. ప్రస్తుతం ఇక్కడున్న డిస్పెన్సరీలో కనీస సౌకర్యాలు లేవని అందుకే 50పడకల ఈఎస్ఐ హాస్పి టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరా టం నిజమైన పోరాటమని.. సమస్య పరిష్కారం అయ్యేం తవరకు కొనసాగించాలన్నారు. ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అనంతరం జహీరాబాద్‌లోని రైల్వే గేట్ వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, మహీంద్రాఅండ్ మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్స్, రాక్ వూల్, పిరామిల్ ప్రధాన కార్యదర్శులు, నాయకులు రాజిరెడ్డి, గణేష్, సందీప్ రెడ్డి, నారాయణ, వంశిక్రిష్ణ,రాజు, శివరామకృష్ణ, బాల్‌రాజ్, సూరి, మహేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

మరదలిపై బావ అత్యాచారం

సహకరించిన తోడికోడలు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

సొంత తమ్ముడి భార్యపై కన్నేసిన అన్న, తన భార్య సహాయంతో మరదలిపై అత్యాచారం చేయగా వారిద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన అక్బరపేట-భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై దుబ్బాక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ పి. శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించి, ఘటన వివరాలు వెల్లడించారు. ఖాజీపూర్ గ్రామానికి చెందిన ఒక కామాంధుడు తన సొంత తమ్ముడి భార్యపై కన్నేశాడు. తన తమ్ముడికి పెళ్లయి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా, పిల్లలు కాకపోవడంతో తన కోరిక తీర్చాలని తన భార్య సహాయంతో మరదలిని భయపెట్టి, లొంగదీసుకుని ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ అత్యాచారం ఘటనను భార్య సహాయంతో వీడియో కూడా తీయించి బెదిరించసాగాడు. పదేపదే బావ, అతని భార్య వేధింపులు భరించలేక భర్త అత్తమామ దృష్టికి తీసుకుపోయినా వారు పట్టించుకోలేదు. దీంతో ఆ మహిళ తన తల్లి, బంధువుల సహాయంతో దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో సిఐకి ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూంపల్లి పోలీసులు అత్యాచారం చేసిన వ్యక్తితో పాటు అతని భార్యపై అత్యాచారం కింద కేసు నమోదు చేసి, వారిని శనివారం అదుపులోకి తీసుకున్నారు అనంతరం కోర్టులో హాజరు పరచి, రిమాండ్‌కు తరలించారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం సిద్దిపేటలోని భరోసా కేంద్రానికి తరలించారు. ఈ సమావేశంలో భూంపల్లి ఎస్సై వడ్లకొండ హరీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో ఐఏఎస్ విపి గౌతమ్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ పురపాలక సంఘంలో శనివారం ఉదయం ఆరు గంటలకు బీరంగూడ మెయిన్ రోడ్డు దగ్గర పారిశుధ్య పనులను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విపి గౌతమ్ ఐఏఎస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇక్రిసాట్ కాలనీ, మధురనగర్ కాలనీలలో పర్యటంచి డోర్ టు డోర్ చెత్త సేకరణ మరియు యూజీడీ ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.రాష్ట్ర రాజ ధానికి సరిహద్దులో ఉన్నందున నూతన కాలనీలతో పాటు నివాసాల సంఖ్య కూడా పెరుగుతున్నదని.. అందుకు అనుగుణంగా నిధుల కేటాయింపు చేపట్టాలని, పారిశు ద్ధ్య సిబ్బంది నియామకం అవసరం ఉందని మున్సిపల్ చైర్‌ప ర్సన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. అనంతరం ఇం టిగ్రేటెడ్ వెజ్‌నాన్ వెజ్‌మార్కెట్ నిర్మాణపు పనులను పరిశీ లించి నిర్దేశించిన లక్ష్యంలోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కమిషనర్ కోరారు. అనంతరం అమీన్పూర్ పెద్దచెరువును సందర్శించి లేక్ వివరాలను, బఫర్జోన్, ఎఫ్టిఎల్ ప్రాంతాలనులను గుర్తించారు. బోర్డులను మరియు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఆక్రమణకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆ తరువాత డంపు యార్డ్‌ను పరిశీలించి చెత్త దిగుమతి వివరాలను మరియు ట్రాన్స్‌పోర్ట్ ద్వారా చెత్త రవాణా తదితర వివరాలను డీఈ వెంకట రమణను అడిగి తెల్సుకు న్నారు. ప్రతీ రోజు చెత్త సేకరణ సక్రమంగా జరగాలని, చెత్త రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తదనంతరం నూతనంగా నిర్మింపబడిన డబల్ బెడ్ రూమ్‌ల వద్దకు వెళ్లి ఇండ్ల యజ మానులను కలిసి అక్కడ వసతులు మరియు అలాట్మెంట్ వివరాల గురించి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో వెంకట రామయ్య, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజన్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, శశికుమార్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు

గజ్వేల్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గణపతి రావు.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ పేడ్ మా కే నామ్ ప్రచార ఉద్యమంలో భాగంగా గజ్వేల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర ఎన్.ఎస్. ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలను నాటడం జరిగిందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గణపతి రావు అన్నారు. శనివారం పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టు లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదన్నారు. మనదేశంలో కనీసం 33% ఉండాల్సిన అటవీ విస్తీర్ణం రోజు రోజుకి తగ్గిపోవడం చాలా బాధాకరమన్నారు. బిడ్డను తల్లి సంరక్షిస్తే తల్లి బిడ్డలను చెట్లు రక్షిస్తాయన్నారు. చెట్ల పెంపకం పైననే మానవ జీవన మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ రమేష్ బాబు, విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ రామచంద్రం, డాక్టర్ పెద్దిరాజు, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ భవాని, అకాడమిక్ కోఆర్డినేటర్ బాలరాజు, డాక్టర్ కవిత, మార్కండేయ, లక్ష్మీ నరసయ్య, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- నర్సాపూర్ బస్టాండ్ లో నీరు నిలవకుండా చూడాలి
- అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు
- ప్రతిష్టాత్మక ఉచిత బస్సుతో మహిళలకు విద్యార్థులకు ఎంతో లబ్ది
- నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ని బస్టాండును ఆకస్మిక తనిఖీ
- బస్సు సౌకర్యం, జీరో టికెట్ పై ప్రయాణికులతో మాట ముచ్చట
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవ తెలంగాణ - నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలో నీ బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ చుట్టూ తిరుగుతూ అన్ని రోడ్లను, భవనాలను , రికార్డులను, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నర్సాపూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు అసౌకర్యాలు కల్పించవద్దని , వర్షాకాలంలో నీరు నిలవకుండా జాగ్రత్త పడాలని, బస్సుల వేళలో సమయపాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఉచిత బస్ మహిళలకు గ్రామీణ ప్రాంతం నుంచి మండల కేంద్రాలకు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉచిత ప్రయాణంపై మహిళలను ప్రయాణికులను తో ముచ్చటించారు. ప్రయాణికులు జీరో చార్జి పై మహిళలు సంతోషం వ్యక్తం చేశారు . గ్రామ ,మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఏలాంటి పర్మిషన్లు లేకుండా భవనాల నిర్మిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామన్నారు. భవన నిర్మాణాలు చేపట్టేవారు ప్రభుత్వ అనుమతితో భవన నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, తాహాసిల్దార్ కమలాద్రి మున్సిపల్ కమిషనర్ జైతూ రాం నాయక్ , మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, కౌన్సిలర్ బుచ్చేస్ యాదవ్, పంబల్ల రామచందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



నవతెలంగాణ పెద్ద శంకరంపేట్

జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, పెద్ద శంకరం పేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని శనివారం పెద్ద శంకరంపేటలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ అని ఆయన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ ఎర్ర శ్రీహరి సాయిలు బుగుడాల కృష్ణ వడితే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
ఆదివారం | 07 జులై 2024 | www.navatelangana.com

జీహెచ్ఎంసీ కమిషనర్‌ని కలిసిన కార్పొరేటర్ పుష్ప



నవతెలంగాణ-రామచంద్రాపురం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆమ్రపాలిని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం రామచంద్రాపురం డివిజన్లో ఉన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. రాయసముద్రం చెరువు, శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఉన్న మల్టీపర్పోజ్ ఫంక్షన్ హాల్, కాకతీయనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఓల్డ్ ఆర్సీపురంలో ఉన్న మీట్ మార్కెట్ కొరకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. నిధుల మంజూరు పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ పుష్ప తెలిపారు. కార్పొరేటర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు సతీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో సెయింట్ పీటర్స్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సెయింట్ పీటర్స్ పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని వి. రుత్విక అద్భుత పరుగు పందెంలో మొదటి స్థానంలో విజయం సాధించింది. అలాగే 7వ తరగతి విద్యార్థి 'వివేకానంద' లాంగ్ జంప్‌లో రెండో స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆ విద్యార్థులిద్దరూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సెయింట్ పీటర్స్ పాఠశాల చైర్మెన్ ఆంథోనీరెడ్డి, కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ మహేందర్‌లు ఆ విద్యార్థులను అభినందించి, మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.



తెల్లాపూర్‌లో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం 102 అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని జరిపారు. ప్రతీయేడు జూలై నెల మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా తెల్లాపూర్‌లో చైర్మెన్ బుచ్చిరెడ్డి సహకార జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘాలు అందరి సహకారంతో అభివృద్ధిపథంలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సునీల్,నాగిరెడ్డి, అనంతయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



బోర్ బావి పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాయికోడ్

జెడ్పీటీసీ నిధులతో బోరుబావి పనులు ప్రారంభించినట్టు స్థానిక తాజా మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో శనివారం బోరుబావి పనులు ప్రారంభించినట్టు చెప్పారు. పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, ఎంపీడీవో షరీఫ్, ప్రధానోపాధ్యాయులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మునిపల్లి

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునిపల్లి ఎస్ఐ సురేష్ సూచించారు. శనివారం మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించి.. సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. సైబర్ నేరాల బారిన పడినప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి రిపోర్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు



పెంపుడు కుక్కలకు టీకాలు

నవతెలంగాణ-చౌటకూర్

ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకొని మండల కేంద్రమైన చౌటకూర్‌లోని స్థానిక ప్రాథమిక పశువైద్య కేంద్రం దగ్గర డాక్టర్ దినాకర్ పాల్ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంతువుల నుంచి మానవులకు ఎటువంటి వ్యాధులు రాకుండా ఈ టీకాలు ఇస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో వెటర్నిటీ అసిస్టెంట్ ప్రభాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఈ క్రషర్లు మాకొద్దు..

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ పరిధి పరిసర గ్రామాల పాలిట శాపంగా మారిన కంకర క్రషర్లు, క్వారీలు తమ గ్రామానికి వద్దే వద్దంటూ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ స్పష్టం చేశారు. మాదారం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదారంతో పాటు పరిసర గ్రామాలకు ఇబ్బంది కరంగా మారిన కంకర క్రషర్లు క్వారీల సమస్య నుంచి రక్షించాలని మాజీ సర్పంచ్ డిమాండ్ చేశారు. కాగా ఈ క్రషర్లు, క్వారీలు వద్దంటూ స్థానికులు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు ఏకా భిప్రాయం వెలిబుచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ బృందం పాల్గొన్నారు.

బొల్లారం బీజేపీ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్‌చారి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ బీజేపీ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడిగా బొల్లారం మున్సిప ల్‌కు చెందిన సీనియర్ నేత శ్రీకాంత్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి శ్రీకాంత్ చారి నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేతలకు, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణపై శిక్షణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా స్థానిక జిల్లా కార్యాలయంలో వైద్యాధికారులు, సూపర్వైజరి సిబ్బందికి శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి.గాయత్రీ దేవి హాజరై మాట్లాడుతూ.. వర్షాకాలంలో జ్వరాలు నమోదు అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నందున.. ప్రతీ గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జ్వరాల సర్వేను నిర్వహించాలన్నారు. వర్షాకాలం మొత్తం ప్రతిరోజు డ్రైట్ డే నిర్వహించాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి అన్ని రకాల ఆరోగ్య సమస్యలపై ఆశా వర్కర్లు ఆరా తీసి వివరాలను నమోదు చేసి నివేదిక అందజేయాలన్నారు. అంతేకాకుండా తాగునీటి పైపులైన్ లీకేజీలను గమనిస్తే వెంటనే పంచాయతీ సిబ్బందికి తెలియజేయాన్నారు. గ్రామీణ ప్రాంతంలో.. పట్టణ మురికి వాడల్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. దోమల నివారణకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ శిరీష పాల్గొని.. సీజనల్ వ్యాధుల లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరి యా అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సహాయ మలేరియా అధికారి శ్రీ రామ్ సుధాకర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డి.నాగ నిర్మల, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విమరణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని అంతారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన చంద్రయ్యను ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డితో పాటు ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. మండలంలోని కంకోల్ అభిషేక్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని సన్మానించి మాట్లాడారు. ఉద్యోగులందరికీ ఏదో ఒకరోజు ఉద్యోగ విరమణ తప్పదన్నారు. కాగా గత36 ఏండ్లుగా ఈ ప్రాంతంలోనే ఉపాధ్యాయుడిగా చంద్రయ్య పని చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, మండల అధ్యక్షుడు చంద్రమౌళి, జిల్లా గౌరవాధ్యక్షుడు ఆకుల ప్రభు, జిల్లా నాయకులు మాణయ్య, దేవిసింగ్, సాబేర్ అలీ, ఎంఈఓ దశరథ్, కాంప్లెక్స్ హెచ్ఎంలు తుకారాం, పట్నం సురేందర్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి





నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతదేశ ఉప ప్రధాని.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలో అధికారులు శనివారం ఘనంగా జరిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేటీ రాజా, శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాటాడుతూ.. జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనన మేనేజర్ శ్రీనివాసరావు, జీఎంలు, డీఆర్వోలు, సీనియర్ అధికారులు, యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జహీరాబాద్ : భారత మాజీ ఉప ప్రధాని, సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పస్తాపూర్‌లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపి.నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వి.రాములు, మొగుడంపల్లి మాజీ ఎంపీపీ హెచ్ గుండారెడ్డి, కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ అక్బర్ హుస్సేన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు జమిలదిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్కత్ బాయ్, నాయకులు అయ్యుబ్ భయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్యక్క అన్నారు. సంగారెడ్డిలోని టీఎన్‌జీఓ భవన్‌లో పీడీఎస్‌యూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యక్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్‌లో ఒక శాతం నిధులు మాత్రమే కేటాయించిందన్నారు. మహిళలపై హింస, లైంగిక దాడులు పెరిగిపోయాయని దాని గురించి మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేయాలన్నారు. అదే విధంగా కౌలు రైతులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని కోరారు. అనంతరం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రాలను అమ్ముకున్నారని, గోల్‌మాల్ చేశారని పెద్దఎత్తున ఆరోపణలు ఉన్నాయని.. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేసి పరీక్ష నిర్వహణను ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. రేవంత్ ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్ కుమార్, పీడీఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పరశురాం,ఉపాధ్యక్షుడు సురేష్, సహాయ కార్యదర్శి రాకేష్, శ్రీశైలం, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నాగరాజు, మధు, రియాజ్, నరసింహారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలను దృష్టిలో పెట్టుకొని డ్రయినేజీ పనులు



నవతెలంగాణ-జోగిపేట

వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వార్డు ప్రజలకు డ్రయినేజీ వలన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. శనివారం 15, 17వ వార్డుకు సంబంధించిన మెయిన్ డ్రయినేజీ పైన కప్పు, కింద పైపులు, సిమెంట్ బెడ్డులు తట్టుకొని మురికి నీరు వెళ్లకపోవడం రోడ్డు పైన మురికి నీళ్లు రావడంతో మున్సిపల్ సిబ్బందితో క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైకప్పు కింద చెత్తా చెదారం తట్టుకొని మురుగునీరు రోడ్లపై పారుతుందన్నారు. గత రెండ్రోజులుగా మరమ్మతులు చేస్తున్నామన్నారు. రెండు వార్డుల పరిధిలో సమస్య ఉండడంతో దానిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి తీర్చుతున్నానని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. మున్సిపల్ అధికారులు కూడా వార్డుల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

కేతకీ హుండీ ఆదాయం రూ.19.50 లక్షలు

- మూడు 2 వేల నోట్లు ప్రత్యక్షం



నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని శనివారం ఆలయ అధికారులు లెక్కించారు. 45 రోజుల హుండీ ఆదాయం రూ.19.50 లక్షలు వచ్చినట్టు ఆలయ ఈవో శశిధర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిందన్నారు. హుండీ లెక్కింపులో పాత రద్దయిన మూడు 2 వేయిల నోట్లు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంపేట ఆలయ ఈవో శివరుద్రప్ప, ఆలయ సిబ్బంది శివ స్వామి, రమేష్, సాయి, రాజరాజేశ్వరీ సేవ సమితి సభ్యులు,ఆలయ అర్చకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఊడుస్తుండగా ఢీకొట్టిన ఆటో

మున్సిపల్ కార్మికురాలికి గాయాలు

- పరామర్శించిన సీఐటీయూ నాయకులు
- ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం



నవతెలంగాణ-సంగారెడ్డి

తెల్లవారుజామున రోడ్డు ఊడుస్తున్న కార్మికురాలిని ఓ ఆటో ఢీకొట్టింది. ఈ ఘటన సంగారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికురాలు రాధా శనివారం ఉదయం కొత్త బస్టాండ్ వద్ద విధుల్లో భాగంగా రోడ్డు ఊడుస్తున్నది. ఈ క్రమంలో ఆమెను ఓ ఆటో బలంగా ఢీకొట్టింది. దాంతో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలు కాగా.. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికురాలిని సీఐటీయూ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. కార్మికురాలు ప్రమాదం జరిగి ఆసుపత్రిలో ఉన్నప్పటికీ.. మున్సిపల్ అధికారులు కనీసం పరామర్శించకపోవడం సరికాదన్నారు. మున్సిపాల్టీలో కార్మికులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.అనేక మంది కార్మికులు చనిపోతున్నా.. వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. లేటు వస్తే ఇంటికి పంపిస్తున్నారని.. ఆ భయంతో కార్మికు లు పనికి వస్తే ఇలా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలన్నా రు. లేని యెడల పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, రాజేష్, లక్ష్మీ వీరమణి, వసుంధర, రాజు, శీను,

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సంస్థ సహకారంతో విద్యాసామగ్రి పంపిణీ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మర్వెల్లి ఖాదీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులకు శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో సుమారు లక్ష రూపాయలు వెచ్చించి స్కూల్ బ్యాగులు, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్లు, కంపాక్స్ బాక్స్, పరీక్ష ప్యాడ్లను శనివారం అందజేశారు. కొంతమంది నిరుపేద విద్యార్థులకు బెడ్ షీట్స్, దుస్తులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ కాశీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉద్యోగులు తమ నెలవేతనంలో కొంత భాగాన్ని పేద పిల్లల కోసం వెచ్చించి విద్యార్థులకు సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సంస్థ కృషిని అభినందించారు. వారి సేవలను నిరంతరం ఈ విధంగానే కొనసాగించాలన్నారు. సంస్థతో పాటు 50 మంది మహిళా ఉద్యోగులు సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి రాయికోడ్ మండల్ జడ్పీహెచ్ఎస్ కర్చల్ ప్రధానోపాధ్యాయులు నరసింహులు, స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జీ.ఓ నెంబర్ 10ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు
- కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీలతో కలిసి ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడి ఉద్యోగులకు నష్టం చేసే జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు అనేక రకాల పనులు చేస్తూ ప్రభుత్వానికి సేవ చేస్తున్నా.. నేటికీ కనీస వేతనం, సౌకర్యాలకు నోచుకోలేని దుస్థితి ఉన్నదన్నారు. గతేడాది 24 రోజులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్‌కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ అవేమీ అమలు చేయకుండా.. ప్రస్తుత ప్రభుత్వం 60 ఏండ్లు పైబడిని వారిని జులై 1 నుంచి డ్యూటీకి రానివ్వకుండా, టీచర్‌కు లక్ష, ఆయాకు రూ.50,000 ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు గ్రాడ్యుటీపై సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని, నెలకు పెన్షన్ రూ.10,000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, ఐసిడిఎస్ బలోపేతానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయకుండా బలవంతంగా ఇంటికి పంపిస్తే మరో రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు శశికళ కార్యదర్శి మంగ నాయకులు ఇందిరా, గౌరమ్మ, కవిత,షేకమ్మ,లక్ష్మి, సంగీత,ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు నష్టం చేసే జీ.వోను రద్దు చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అంగన్వాడీలకు నష్టం చేసే జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నారాయణఖేడ్ ఏరియా బాధ్యులు నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో అంగన్వాడీల సమా వేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్‌కి రూ.2 లక్షలు, ఆయాకు 1 లక్షతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలన్నారు. బెనిఫిట్స్ ఇవ్వకుండా బలవం తంగా పంపిస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదన్నారు. ఉద్యోగులకు నష్టం చేసే జీవో నెంబర్ 10ని రద్దుచేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులు అనేక రకాల పనులు చేస్తూ ప్రభుత్వానికి సేవ చేస్తున్నా.. వారికి కనీసం వేతనాలు రావట్లేదన్నారు. అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్లకు గ్రాడ్యుటీపై సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. నెలకు పెన్షన్ రూ.10,000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని, ఐసిడిఎస్ బలోపేతానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ఆర్డీఓకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు ఎం.బస్వరాజ్ పటేల్, నారాయణఖేడ్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ మాట్లాడుతూ.. ఆసరా పెన్షన్స్ పెంచుతామని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని.. కాబట్టి వెంటనే ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. పెన్షన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300ను రూ.3,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికైనా స్పందించి.. వికలాంగుల పెన్షన్‌ను రూ.6000, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్స్ రూ.4000లకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సిములు, ఉపాధ్యక్షులు ప్రకాష్ రావు, వికలాంగులు పాల్గొన్నారు.

సంక్షేమ పాఠశాలలో రెగ్యులర్ స్టాఫ్‌ను నియమించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌లో గల సాంఘిక సంక్షేమ పాఠశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను నియమించాలని పేరెంట్స్ కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు శనివారం గురుకుల పాఠశాలను సందర్శించి.. విలేకరుల సమావేశంలో పేరెంట్స్ కమిటీ చైర్మెన్ రాజు నాయక్, నర్సాపూర్ శంకర్, నర్సింలు, సంజీవులు మాట్లాడారు. ఈ విషయంపై ఆర్సీఓకు మెమోరాండం ఇచ్చి పదిరోజులవుతున్నా.. ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నేటికీ విద్యార్థులను జాయిన్ చేసుకోలేరన్నారు. పేద విద్యార్థులను వెంటనే జాయిన్ చేసుకోవాలని ఆర్సీఓకు విన్నవించినా పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలామంది టీసీ తీసుకుని వెళ్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇక్కడ రెగ్యులర్ స్టాఫ్‌ను నియమించాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

పాఠశాలలను సందర్శించిన డీఈవో



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాల, వడియారంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డీఈఓ డాక్టర్ రాధా కిషన్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట ప్రార్థన సమయంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులు ఇచ్చిన హొంవర్క్ ను పూర్తి చేయాలని, మన ఊరు మనబడి నిధులు త్వరగా మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తానన్నారు. బీసీ హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు పంపే విధంగా ప్రయత్నం చేయాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో భయం పోగొట్టే విధంగా విద్యా బోధన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, లీలావతి, విజయలత, సిద్ధిరాములు ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, రావుల వెంకటేష్, రేఖ,శారదా,సుధాకర్ రెడ్డి,సురేందర్, నాగరాజు,అమరేశ్వరి,సరస్వతి,సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భాస్వరం కరిగించే బ్యాక్టీరియా ద్రావణంపై క్షేత్రస్థాయి ప్రదర్శన



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రైతులకు భాస్వరం కరిగించే బ్యాక్టీరియా ద్రావణంపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి తెలిపారు శనివారం మండల పరిధిలోని ఔరంగాబాద్ గ్రామంలో నారుమడి , జిలుగు పచ్చిరొట్ట పైరు, కూరగాయల పంటను ఏవో నాగ మాధురి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భాస్వరం కరిగించే బ్యాక్టీరియా ద్రావణం క్షేత్ర ప్రదర్శన కూడా చేయడం పట్ల రైతులకు అవగాహన కలుగుతుందని తెలిపారు.విత్తన శుద్ధి, వరి నారు వెర్ల శుద్ధి కూడా నారుమడులా ద్వారా చేయొచ్చని తెలిపారు వర్షాకాలం నారుమల్లలు రైతులకు వ్యవసాయానికి అనుకూల సమయమని విత్తన శుద్ధి నాగమల్లు చేసుకుంటే బాసర బ్యాక్టీరియా క్షేత్రస్థాయి పరిశోధన రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ భార్గవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ధరణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

- అధికారులు సమయపాలన పాటించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ఆర్డీవో కార్యాలయ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నర్సాపూర్

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ, రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో అప్‌డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పలు రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటిలో నుంచి వెళ్ళిపోయి శవమై కనిపించాడు





నవతెలంగాణ-నిజాంపేట

ఓ వ్యక్తి ఇంటిలో నుంచి వెళ్ళిపోయి శవమై కనిపించిన సంఘటన నిజాంపేట మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రామాయంపేట మండల పరిధిలోని రాయలపూర్ గ్రామానికి చెందిన కొంతాలపల్లి స్వామి (43)కి మతిస్థిమితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్సలు చేయిస్తున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రి నుంచి ఎవరికి చెప్పకుండా పోతరెడ్డిపేటలో ఉంటున్న సోదరి ఇంటికి వచ్చాడు. ఈ నెల 3వ తేదిన భోజనం చేసిన తర్వాత ఇంట్లో నుంచి బయటకు వెళ్లి మతిస్థిమితం లేక తిరుగుతూ నస్కల్ గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో ఒడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తూ ప్రమాదవశాత్తు పూడ్చిన పాత బోరు బావిలో పడి ఊపిరాడక చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ జైపాల్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య వెంకటలక్ష్మి, కూతురు వర్షలు ఉన్నారు.

శాసనమండలి వైస్ చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్‌ని మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశామని గ్రామ సీనియర్ నాయకులు దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా బండ ప్రకాశ్‌కు శాలువా కప్పి సన్మానించామన్నారు. వైస్ చైర్మన్ నిధుల నుండి వెంకటాపూర్ గ్రామానికి బీసీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేశారన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఫారాలను కూడా సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధ రాములు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో స్పెషల్ డ్రైవ్

- మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 6 వార్డులోని స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తిరుగుతూ వీధి దీపాలు, డ్రైనేజీస్ వర్షాకాలంలో మొలిచే రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్,కౌన్సిలర్లు రవిగుప్తా, రఘుపతి,శ్రీశైలం గౌడ్,రవీందర్ రెడ్డి,రాజు,నర్సోజి,కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్,అనిల్,నాగులు,మేనేజర్ రఘువరన్, ఆర్ఐ రమేష్,జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, వార్డ్ ఆఫీసర్స్ తదితులున్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- పెద్దశంకరపేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కృషి చేయాలని పెద్దశంకరపేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శనివారం అమ్మ పేరుతో చెట్టు కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని ప్రదేశాలలో బీజేపీ నాయకులు కార్యకర్తలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు గ్రామాలలో బూత్ స్థాయి వరకు ప్రతి ఇంటికి మొక్కలు నాటేలా బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాగా మండల పరిధిలోని చీలపల్లి.. బుజరాన్ పల్లి గొట్టిముక్కుల జూకల్ ఆరేపల్లి మూసాపేట్ బూరుగుపల్లి లక్ష్మాపూర్ కమలాపూర్ ఆయా గ్రామాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్య ప్రకాష్ శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ బుగుడాల కృష్ణ సుభాష్ గంగారెడ్డి మల్లేశం విజయ్ అనిల్ రమేష్.. తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ఆర్డిఓ, తహశీల్ కార్యాలయాల్లో ప్రజావాణి



- మెదక్ ఆర్డీఓ రమాదేవి

నవతెలంగాణ-మెదక్ టౌన్

పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల ప్రజావాణి నిర్వహించి దరఖాస్తులు స్వీకరణ ఉంటుందని ఆర్‌డీఓ రమాదేవి తెలిపారు. ప్రజలు ఆయా మండలానికి సంబంధించిన సమస్యను సంబంధిత ఆర్డీవో కార్యాలయాలు మండల తహశీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులను అందజేయాలన్నారు. శనివారం ఆర్డిఓ కార్యాలయం నుంచి ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దరఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి తహసిల్దారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూరభారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయని ఆమె పేర్కొన్నారు.

ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి



నవతెలంగాణ-నిజాంపేట

ఏక్ దేశ్ మే దో నిషాన్ దో విధాన్ దో ప్రధాన్ నహి చాలేగా అని నినదించిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. బిజెపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సుమారు 50 చెట్లు నాటడం జరిగిందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సిద్ధరాం రెడ్డి,ఆముదరాజు,బూత్ అధ్యక్షులు గెరిగేంటి బాబు,మేకల రమేష్,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

జూనోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పెంపుడు కుక్కలకు టీకాలు వేసిన కలెక్టర్



నవతెలంగాణ-నర్సాపూర్

జోనోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేస్తున్న రేబిస్ టీకాల పంపిణీ కార్యక్రమాని కలెక్టర్ హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు జంతువుల నుంచి సంక్రమించే జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పెంపుడు జంతువులకు యాంటి రాబిస్ వాక్సిన్ వేయలని సూచించారు. జులై ఆరో తేదీని జూలోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల నివారణ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రులలో పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయిస్తుందన్నారు. జూనోటిక్ వ్యాధికి వ్యతిరేకంగా అవగాహన పెంచడానికి మనం ప్రతిసంవత్సరం గుర్తుచేసుకుంటున్నమని తెలిపారు. మూగజీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరం. మనం ఎంతో అభిమానంగా పెంచుకునే కుక్కల నుంచి రేబిస్. గజ్జి, పశువులు, గొర్రెలు, మేకలు వంటి గడ్డి తినే జంతువుల నుంచి ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు మనుషులకు సోకే ప్రమాదం ఉందన్నారు. సంక్రమిత వ్యాధులనే జూనోసిస్ వ్యాధులు అంటారు. ముఖ్యంగా వీధి కుక్కల నుంచి రేబిస్ వేగంగా వ్యాపించి ప్రాణాంతకంగా మారుతుంది. పశువుల నుంచి మనుషులకు తరచుగా వచ్చే మరో వ్యాధి ఆంత్రాక్స్. దీన్ని దొమ్మ రోగం అని కూడా పిలుస్తారు. మనుషుల్లో చర్మంతో పాటు పేగులు, ఊపిరితిత్తులకు సోకే ఈ వ్యాధి అత్యంత ప్రమాదం అని అన్నారు. పశువులు, గొర్రెలు, మేకలు, గాడిదలు, గుర్రాల్లో ఆంత్రాక్స్ చాలా వేగంగా విస్తరిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి విజయ శేఖర్ రెడ్డి. జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య, ఏ డి ఏ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, ఎంపీడీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి



- అంగన్వాడి టీచర్, ఆయాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష

నవతెలంగాణ-మెదక్ టౌన్

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని అంగన్వాడీ టీచర్ ఆయాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సమ్మలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్‌తో పాటు టీచర్‌కు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయల సౌకర్యం కల్పించాలని, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా టీచర్‌కు 2 లక్షల హెల్పర్స్ కు లక్ష, పెన్షన్స్ సౌకర్యం, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్నా అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10ని తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్దాక్షిణ్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వంతో రాయబారాలు నడిపామని కమిషనర్‌కు విన్నవించామన్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని, గత ప్రభుత్వాలను గడగడలాడించిన అంగన్వాడీలు, సమస్యలు పరిష్కరించకపోతే ఆ ప్రభుత్వాలకు పట్టిన గతే రేవంత్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు 48 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలతో కొన్ని హక్కులు సాధించుకున్నామని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీలు ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నారని, సంబంధం లేని పనులు చేయిస్తున్నారని ప్రజలలో తలలో నాలుక మాదిరిగా ఉంటున్నారని వారి సేవలను గుర్తించి వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ తక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొనాష్తురు.

బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు



నవతెలంగాణ-మనోహరాబాద్

భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని నిర్వహించారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేందర్, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కార్మిక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తూప్రాన్ బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణతోపాటు ప్రజా,దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వెనుకబడిన అట్టడుగు వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావమ్ అని మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాసాయిపేట యాదగిరి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేశం,రవి గుప్తా,సత్య లింగం, ప్రజా,దళితసంఘాల నాయకులు సర్గల నర్సింగరావు, సర్గల రాములు,సామల అశోక్, ఏర్పుల లక్ష్మణ్,కోరబోయిన ప్రవీణ్ కుమార్, పసుల నర్సింగరావు,ఎర్పుల బాలరాజ్,ఆబోత్ పల్లి నర్సింలు,ఆంజనేయులు, గజ్జెల కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. భారత మాజీ ఉప ప్రధానమంత్రిగా బడుగు బలహీనాల పేదల సామాజిక న్యాయం, అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేశారని కొనియాడారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా రాజ్యాంగపరమైన చట్టాల అమలులో కీలకమైన పాత్ర పోషించారు.స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక న్యాయ సాధకుడు,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త అని కొనియాడారు.





సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా చూడాలి
- అంగన్వాడీలలో విద్యార్థులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి
- ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని కూచన్ పల్లి,ఫరీద్ పూర్ గ్రామాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు చేశారు.గ్రామంలో వాడలను ,అంగన్వాడీ కేంద్రాలను, మురికి కాలువలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లను మురికి కాలువను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వకుండా ఉండాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, అంగన్వాడీలో పిల్లలకు, బాలింతలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. మలేరియా, డెంగీ టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మాజీ సర్పంచ్ దేవగౌడ్, పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తే పద్ధతిని పరిశీలించిన విద్యార్థులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఉప్పలపు శంకర్ అనే రైతు పొలంలో డ్రం సీడర్ తో వరి విత్తే పద్ధతిని, సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ హైదరాబాద్ ఫైనల్ ఇయర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సందర్శించి పరిశీలించారు. ఈ పద్ధతిలో వరి విత్తడం ద్వారా నారు పోయడం, నాటు పెట్టడం లేకుండా నెరుగా వరి విత్తుకోవచ్చు అన్నారు. సాంప్రదాయ పద్ధతి కన్నా ఈ పద్ధతిలో విత్తన మోతాదు కూడా తగ్గించుకోవచ్చని దూర దూరం వేయడం వల్ల సూర్యరశ్మి , గాలి మంచిగా తాకి పిలకలు బలంగా పెరిగి చీడపీడల బెడద కూడా తగ్గుతుంది అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి దీపిక మాట్లాడుతూ ఈ పద్ధతి ద్వారా వరి విత్తడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడమే కాకుండా దిగుబడి కూడా పెరిగే అవకాశం ఉందని, రైతులు ఇలాంటి ఆధునిక దిగుబడిలు సాధించాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పలపు లక్ష్మీ నరసయ్య, శంకర్, అశోక్, శ్రీనివాస్, విద్యార్థులు అఖిల్, అశోక్, మౌనిక , రిషిక, మణిదీప్, వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి, నలుగురి అరెస్ట్

- పేక ముక్కలు, రూ. 22,460లు సీజ్

నవతెలంగాణ-మనోహరాబాద్

మండలంలోని జీడిపల్లి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 22,460లను సీజ్ చేసినట్టు మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీడిపల్లి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతున్నారని సమాచారం వచ్చినట్టు తెలిపారు ఈ దాడిలో మూడు సెల్ ఫోన్లు, పేకాట ముక్కలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మనోహరాబాద్ మండలంలో పేకాటకు సంబంధించిన, ఇతర అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం అందిస్తే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు.

సాయికృష్ణ హాస్పటల్‌పై చర్యలేవి..?

- ఓ ప్రజా ప్రతినిధి హస్తం వల్లే బ్రేక్ పడిందని అనుమానాలు
- ఆలస్యం అయితే ధర్నాలు ఆందోళనలు చేస్తాం
- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు హెచ్చరిక



నవతెలంగాణ-రామాయంపేట

నిర్లక్ష్య వైద్యం వల్ల నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తల్లి, బిడ్డల మరణానికి కారణమైన రామాయంపేట మండల కేంద్రంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ పై చర్యలు ఏమయ్యాయని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు ప్రశ్నించారు. శనివారం ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో సాయి కృష్ణ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ కృష్ణవేణి, ఆమె భర్త శ్రీనివాస్ రెడ్డి, కుమారుడు శశాంక్ రెడ్డి, కుమార్తె సంజనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రోళ్ల రవిబాబు మాట్లాడుతూ విచారణ జరిగి 20 రోజులు గడుస్తున్నా హాస్పిటల్ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. సాయి కృష్ణ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి తప్పిదం వలనే తల్లి బిడ్డలు మరణించినట్లు, విచారణలో తేలిందని జిల్లా వైద్యాధికారి మీడియా ముఖంగా స్పష్టం చేసినట్టు ఆయన గుర్తు చేశారు. 20 రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అధికార రాజకీయ పార్టీ పెద్దల హస్తముందని అనుమానం వ్యక్తమవుతుందన్నారు. ఓ అధికార పార్టీ ప్రజా ప్రతినిది బాధితురాలికి న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నట్టు, జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ రిపోర్టు ఆధారంగా, సాయి కృష్ణ హాస్పటల్ యాజమాన్యంపై తదుపరి చర్యలు తీసుకోవాలని, లేనిచో ఉన్నత న్యాయస్థానాన్ని, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరగకపోతే ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డి.బి.రాజు, ప్రసన్న, సుమన్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వాలి

- బీజేపీ ఫ్లోర్ లీడర్‌కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మల్లేష్



నవతెలంగాణ-మనోహరాబాద్

గత ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచులుగా తాము గ్రామంలో అభివృద్ధి పనులకు వెచ్చించిన లక్షలాది రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మల్లేష్ డిమాండ్ చేశారు. బిల్లులను చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలంటూ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజుల ఆధ్వర్యంలో శాసనసభ ఫ్లోర్ లీడర్ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు సర్పంచులుగా ఉన్న సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు వారు తెలిపారు. గ్రామాలలో వీధిలైట్లు, అంతర్గత మురుగు కాలువ ఏర్పాటు,, పల్లె ప్రకృతి వనం, రైతు వేదికలు, వైకుంఠధామం, మన ఊరు మనబడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి అభివృద్ధిలో తెలంగాణలోని గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దినట్టు వారు తెలిపారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామపంచాయతీలను గ్రామాలను ఆరోగ్యవంతమైన పంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు రాకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి లో ఆదర్శవంతంగా చేయాలనే లక్ష్యంతో సొంత డబ్బులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు వారు తెలిపారు. పెండింగ్ వేతనాలను మొత్తం వెంటనే చెల్లించే విధంగా అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
ఆదివారం | 07 జులై 2024 | www.navatelangana.com

మినీ స్టేడియం నిర్మాణ పనులు చేపట్టాలి

- సీపీఐ(ఎం)నాయకుల సందర్శన
- గుత్తేదారు నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టాలని డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

గత రెండేళ్లుగా నిలిచిపోయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం)నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో అర్ధాంతరంగా నిలిచిన మినీ స్టేడియాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నిర్మాణ పనులు నిలిచిపోయి అసంపూర్తిగా మినీ స్టేడియం దర్శనమిస్తోందన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి నిర్మాణ పనులు చేపట్టాలని తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గుత్తేదారుపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు బొమ్మిడి సాయి కృష్ణ, సంగ ఎల్లయ్య, రసూల్, అరవింద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాల కొరకు ధృవీకరణ పత్రాల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకు సర్టిఫికెట్ల ధృవీకరణ పత్రాల పరిశీలన శనివారం నుంచి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్య నారాయణ తెలిపారు. ఈ నెల 10 వరకు సర్టిఫికేట్‌ల పరిశీలన కొనసాగుతుందని చెప్పారు. 425 మంది హాజరయ్యారు. నితిన్ పవార్, మాణిక్యం, సీహెచ్.శ్రీనివాస్, రాజు, సంధ్యా రాణి, కవిత, జ్యోతి, విజయ్ కుమార్, శ్రీనివాస్, రాజమౌళి, స్వామి, వాణి తదితరులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేశారు.

ముందస్తుగా జగ్గారెడ్డిరెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-నంగునూరు

తమ అభిమాన నాయకుడిపై ఒక్కొక్కరు ఒక్కో విధంగా అభిమానం చాటుకుంటారు.. చూస్తూనే ఉంటాము.. తాజాగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెలికాని యాదగిరి యాదవ్ తమ అభిమాన నాయకుడైన సంగారెడ్డి టైగర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని నారుమళ్ళల్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమాన నేతపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు. ఆదివారం జగ్గారెడ్డి బర్త్ డేతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. చెలికాని యాదగిరి తన వ్యవసాయ బావి వద్ద ఉన్న పొలంలో వరి నారు మడిలో జగ్గన్నకు జన్మదిన శుభాకాంక్షలు అని వచ్చే విధంగా అక్షరాలను రూపొందించి తమ అభిమాన నేతకు శుభాకాంక్షలు తెలిపి అభిమానం చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, నాయకులు జంగిటి శ్రీను, ఏటీ నాగరాజు, రాగుల కృష్ణ (క్రిష్) తదితరులు హాజరైనారు.

ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు

- బీజేపీ రాష్ట్ర నాయకులు పేర్ల శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు పేర్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం నిధులు మంజూరు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా ప్రచారం చేసుకుంటుందని ఆయన చెప్పారు. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు అనేక గ్రాంట్ల ద్వారా నిధులు పంపిస్తుందని వాటి ద్వారా రోడ్లు, మురికి కాలువల పనులు పంచాయతీ కార్యదర్శులు ,సంబంధిత శాఖ అధికారులు పనులు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కేంద్ర ప్రభుత్వం నిధులను తమ నిధులుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర నిధులను బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మెదక్ పార్లమెంటు అభివృద్ధి కోసం ఎంపీ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టి కొన్ని నిధులను కేటాయించాలని ఆయన దృష్టికి తీసుకుపోతామన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ -గజ్వేల్

షరతులు లేకుండా రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలంటే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు రుణాలు అందించడంలో అనేక షరతులు విధిస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా రైతు బీమా, రైతు భరోసా కార్యక్రమాలను చేపట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కోసం రుణాలు ఇవ్వాలంటే రుణమాఫీ చేయాలంటే షరతులు విధిస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. ఇప్పటివరకు రైతు బీమా, రైతు భరోసా పథకాలు అమలు కావడం లేదన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం తప్ప చేయడం లేదన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మిగిలిపోయిన పనులకు మిగిలిపోయిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే స్థానిక మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జోక్యం చేసుకొని నిధులు మంజూరుకు కృషి చేయాలని ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ ఉన్న రింగురోడు సైతం పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలి



నవతెలంగాణ-వర్గల్

చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని తద్వారా వారికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వర్గల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వేలూరు అంగన్వాడీ కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఆరేళ్లలోపు చిన్నారుల బరువు, ఆరోగ్య పరిస్థితులు పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పిల్లల్లో వయసుకు తగిన బరువు ఉండాలని, ఒకవేళ తక్కువ ఉంటే వారికి వివిధ రకాల పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. దీంతో శక్తివంతమైన శరీరం, జీవన పరిమాణం పెరుగుతుందని అన్నారు. నిర్లక్ష్యం చేసిన పక్షంలో పోషకాహార లోపం ఫలితంగా వివిధ రకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల పదవ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువు తీసే కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణా రెడ్డి, అంగన్వాడి సిబ్బంది హరిత తదితరులు పాల్గొన్నారు.

యాదయ్యకు రూ. 5 వేల అర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గోవిందారం యాదయ్య గత రెండు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ రాష్ట్ర నాయకులు దర్పల్లి చంద్రం శనివారం రాంపూర్ గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే రూ. 5 వేల అర్థిక సహాయాన్ని అందించారు.

నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ శనివారం.పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు సలహాలు పాటిస్తూ గజ్వేల్ నియోజకవర్గంలో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, తూప్రాన్ మున్సిపల్ పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. రింగ్ రోడ్డు, మిగతా అభివృద్ధి పనులపై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు.

అక్రమ అరెస్టును ఖండించిన ఐద్వా



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థి, యువజన సంఘాల నాయకులను ఏ కారణం లేకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఐద్వా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన తీవ్రంగా ఖండించారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఏ కారణం లేకుండా విద్యార్థులను రాత్రికి రాత్రే వారి ఇండ్ల నుంచి అక్రమంగా అరెస్టులు చేసి తీసుకుపోయి, పోలీస్ స్టేషన్‌లో పెట్టడం సరైనది కాదన్నారు. ఎలాంటి కార్యాచరణ లేకుండా పోలీస్ అధికారులు అత్యుత్సాహం చూపెడుతూ అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తీరునే, ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అంగన్వాడీలకు నష్టం కలిగించే జీవో 10ని రద్దు చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని,.అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి జూలై 1 నుంచి ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు,హెల్పర్లకు రూ.1 లక్ష చెల్లించాలన్నారు. శనివారం దుబ్బాకలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ చంద్రకళకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ. భాస్కర్ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు సుమారు 10 వేల మంది పని చేస్తున్నారన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని వెల్లడించారు. ఈ సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ లకు రూ.2 లక్షలు, హెల్పర్‌లకు రూ. 1 లక్ష పెంచుతామని, పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ ఉద్యోగుల స్థితిగతులు, గత 24 రోజులు సమ్మె జరిగిన పరిస్థితిని, ఆ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి వివరంగా ప్రభుత్వం ఐసీడీఎస్ మంత్రి, అలాగే ఐసీడీఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చామని తెలిపారు. అయిననూ పై అంశాలను పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయమని,.పైగా రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా ఏకపక్షంగా అతి తక్కువ డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను జూలై 1 నుంచి ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అంగన్వాడీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, జీవో 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి హెల్పర్స్ లక్ష్మి నర్సవ్వ, భూదవ్వ, నర్సవ్వ, మల్లవ్వ, పాపవ్వ పాల్గొన్నారు.



బడుగుల ఆశాజీవి బాబు జగ్జీవన్ రామ్











నవతెలంగాణ - సిద్దిపేట

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బీజేఆర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ, నాయకులు సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, రియాజ్, గంప మహేందర్ రావు, కాలీముద్దీన్, అత్తు, మార్క సతీష్, మహిళా జిల్లా అధ్యక్షులు లక్ష్మి, దాస ఆంజన్న, మంద పాండు, సాంబమూర్తి, ఎర్ర మహేందర్, మహిపాల్ రెడ్డి, గియాసుద్దీన్, అంజి రెడ్డి, అర్షద, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, బడుగుల ఆశాజీవి బాబు జగ్జీవన్ రామ్ అని మహనీయుల జయంతి ఉత్సవాలు కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి, చేబర్తి మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్ లు అన్నారు. శనివారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి ఉపప్రధాని, సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు ,ఆయన అశాయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి ,నాయకులు చిన్ని కృష్ణ,బొమ్మని బాలకృష్ణ ,ఉపాధ్యాయులు నర్సింలు,శ్రీధర్, విద్యార్థులు తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నంగునూరులో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కోల రమేశ్ గౌడ్, చెలికాని యాదగిరి యాదవ్, బాబు జగ్జీవన్ రాం సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి,దళిత సంఘాల నాయకులు దేవులపల్లి కిష్టయ్య, నర్సింగరావు , బాల్ రాజు,పెర్మని యాదగిరి,రాజు, హరిబాబు, గణేశ్,పాపిగారి నరేశ్, దేవులపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో శనివారం బాబు జగజీవన్ రావమ్ వర్ధంతి కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలో తూప్రాన్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్, మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, నక్క రేగొండ గౌడ్, సమీర్, లక్ష్మారెడ్డి, మథిన్, నాగరాజు గౌడ్, సురేష్, లక్ష్మణ్, అస్గర్, వహీద్, రమేష్ గౌడ్, ప్రభాకర్, శ్రీగిరిపల్లి కుమార్, మల్లేశం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు చెక్కపల్లి రాజమల్లు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడు దొమ్మాట జోగయ్య, ఇస్తారిగల్ల యాదగిరి, ఎల్లం, రామచంద్రం, రాములు, స్వామి, సంజీవులు, పలువురు పాల్గొన్నారు.

పెండింగ్ రోడ్డు పనులను పూర్తి చేయాలి

- ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇంద్ర పార్క్ నుండి కోట మైసమ్మ రోడ్డు ఢిల్లీ వాల్ హోటల్ వరకు పూర్తి చేసి అక్కడి నుంచి పనులు జరగడం లేదని గజ్వేల్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్కర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కోట మైసమ్మ రోడ్డు లో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు కేటాయించి రోడ్డును పూర్తి చేయాలని ఆయన కోరారు. రోడ్డులో ఇల్లు కోల్పోయిన వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద మురుగుకుంట వల్ల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఇంద్ర పార్క్ నుంచి మురికి నీరు మురికి కాలల్లో వెళ్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద మురికి కాలువ లేకపోవడం వల్ల అక్కడ నిలిచిపోతుందన్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా మురికి కాలువ లేకపోవడం వల్ల మురికి నీరు ఇండ్ల మధ్యన నిలిచిపోయిందన్నారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టూ కేసీఆర్ కృషితో రింగ్ రోడ్డు వేయడం జరిగిందని సంగాపూర్, రైల్వే ట్రాక్ వద్ద కొంత పనులు నిలిచిపోయాయని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తే గజ్వేల్‌లో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, కోట మైసమ్మ రోడ్డు, రింగ్ రోడ్డు పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమాచార కమిషన్ కమిషనర్‌గా అనిల్ కుమార్‌ని నియమించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నా సమాచార శాఖ కమిషనర్‌గా కౌన్సిల్ ఫర్ సిటీజెన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు మంచికట్ల అనిల్ కుమార్‌ని నియమించాలని సీసీఆర్ సెంట్రల్ కమిటీ సభ్యులు గుండ్ల శివ చంద్రం, సాజిద్ పాషా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కొరకు పాటు పడే అత్యంత కీలకమైన సమాచార శాఖ కమిషనర్ పోస్ట్ ఎన్నో రోజుల నుంచి ఖాళీగా ఉందని, దానివల్ల ఎన్నో ఫైల్లు పెండింగ్‌లో ఉన్నాయని, సమస్యలు పరిష్కారం కాక, సమాచారం హక్కు చట్టం నీరు గారే ప్రమాదం ఉందన్నారు. సామాజిక స్పృహతో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ స్థాపించి సమాచార హక్కు చట్టం ద్వారా ఎన్నో సమస్యల్ని పరిష్కారం చూపుతూ, ఇప్పటి వరకు 6 వేలకు పైగా సామాజిక కార్యక్రమాలు చేపడుతూ, పారదర్శక పాలనే ధ్యేయంగా ముందుకు వెళుతున్న విద్యవేత్త, సామాజిక వేత్త, ఉచిత సివిల్స్ కోచింగ్‌లు నిర్వహిస్తున్న మంచికట్ల అనిల్ కుమార్‌ని సమాచార కమిషనర్‌గా నియమించాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీసీఆర్ సభ్యులు గుండు రవితేజ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు అవసరం



నవతెలంగాణ-జగదేవపూర్

పెంపుడు జంతువుల నుంచి మానవులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారిని శ్వేత సూచించారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక పశు వైద్య సంవర్ధక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకుని పెంపుడు కుక్కలకు ఉచిత ఆంటీ రేబిస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారిణి మాట్లాడుతూ పెంపుడు జంతువులతో ప్రజలు శుచి శుభ్రతను పాటిస్తూనే నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లలో పెంచుకునే కుక్కలు, పిల్లులకు తప్పనిసరిగా రేబిస్ టీకాలు సకాలంలో వేయించడం ద్వారా వ్యాధి సంక్రమించకుండా నిరోధించవచ్చన్నారు. కుక్క కాటుకు గురైన వ్యక్తులు చికిత్స పట్ల అలసత్వం చూపిస్తే ప్రాణాపాయ పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉంటుందని సూచించారు. మండల పరిధిలో 11 కుక్కలకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్ ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో రోడ్డు మరమ్మతులు, 33 కేవీ లైన్ మరమ్మతులు ఉన్నందున నేడు దర్గపల్లి, బద్దిపడగ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సిద్దిపేట టౌన్ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడినందుకు ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత వాగ్దానాలు



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోసపూరిత గ్యారెంటీలు, వాగ్దానాలు చేసి గద్దెనెక్కిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్‌లు ఆరోపించారు. శనివారం నంగునూరు మండలం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని కాలాయాపన చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఖరీఫ్ సీజన్‌కు ముందే పెట్టుబడి సహాయం అందించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిటా ఎకరానికి సంవత్సరానికి పదిహేను వేలు అందజేస్తామని గ్యారెంటీ ఇచ్చి మోసం చేస్తుందని విమర్శించారు. రైతు భరోసా పేరిట ఉప సంఘం అంటూ కాలయాపన చేస్తూ రోజుకో షరతు పెడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. అధికారంలోకి రాగానే అన్ని రకాల ఫించన్లు పెంచుతామని చెప్పిన మాటలు ఎక్కడా అమలు కావడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఒక్క గ్యారెంటీ అమలు కాలేదని వాపోయారు. పార్టీల ఫిరాయింపు మీద ఉన్న సోయి ప్రజా పాలనపై లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లి మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు చింతల కిష్టయ్య, రచ్చ సిద్దు, మంత్రి రాంరెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సాయం

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

ప్రమాదవశాత్తు ఓ రైతు సంపులో పడి రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జగదేవ్ పూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బస్వరాజు యాదగిరి (50) అనే రైతు శుక్రవారం తన వ్యవసాయ బావి వద్ద ఉన్న సంపులోకి దిగి కరెంటు మోటారును సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలై నీటిలో మునిగిపోయాడు. ఈ క్రమంలో మృతుడి భార్య పరిసర ప్రాంతంలోని పలువురి రైతుల సహాయంతో బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయంలో మృతుడి భార్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. కాగా మృతుడు యాదగిరికి భార్యతో పాటు కూతురు, కుమారుడు ఉన్నారు.



రజక సంఘం ఆర్థిక సాయం

సంపులో పడి ప్రాణాలు కోల్పోయిన బస్వరాజు యాదగిరి కుటుంబ సభ్యులను శనివారం జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి మృతుడి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, నర్సయ్య, చంద్రమౌళి, కుమార్, ఐలేని, నరేష్, రాజయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- మంత్రుల దృష్టికి తీసుకు పోతాం



నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని పీసీసీ ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ విజయ్ కుమార్, గజ్వేల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దూరు మల్లారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మల్లన్న సాగర్ పల్లె పహాడ్ గ్రామంలో ఇటీవల చనిపోయిన గూడూరు కొండయ్య కుటుంబాన్ని వారు ఓదార్చరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలను ఆదుకుంటుందని వారు చెప్పారు. కొండయ్య కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, ఉమ్మడి జిల్లా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి నాయకులు బండారు శ్రీకాంత్ రావు ల దృష్టికి తీసుకుపోతామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరు మల్లేశం సహకారంతో పదివేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్ము మల్లేశం, పార్టీ సీనియర్ నాయకులు పంజాల రవి గౌడ్, దుర్గయ్య, భాను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 07 జూలై 2024 | www.navatelangana.com

అంగన్ వాడిలో గ్రోత్ మేళా



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని అంగడి కిష్టాపూర్ అంగన్‌వాడిలో శనివారం గ్రోత్ మేళా కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉంటామని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని అంగడికిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ రాములు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలను ప్రత్యేకంగా మాతా శిశు రక్షణ కేంద్రాలుగా భరోసా నిస్తుందన్నారు. ఈ కేంద్రాలు గ్రామానికి అనేక రూపాలలో సేవలు అందిస్తున్నాయని, ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్ వాడీ టీచర్ వసంత ,పంచాయతీ కార్యదర్శి నీలిమా, టీచర్లు రాణి, నాగలక్ష్మి ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగరాణి వివోఏ దివ్య ,ఏఎన్ఎం బిపాషా, ఆశా కార్యకర్త భారతి ,మహిళలు తదితరులున్నారు.

ఎంఈవోను సన్మానించిన టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యాదవరెడ్డిని శనివారం టీపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు బుడుగు రాజేందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని కోరారు. మండల విద్యాభివృద్ధికి తమవంతు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహమూద్, రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.పద్మయ్య మండల నాయకులు ఆర్.చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరళ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీని సన్మానించిన గ్రామస్తులు



నవ తెలంగాణ- కొండపాక

కొండపాక మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్‌ను శనివారం లకుడారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైస్ ఎంపీపీగా పదవిలో ఉండి మా గ్రామానికి ఎన్నో నిధులను, వ్యక్తిగతంగా ప్రజలకు అండదండగా ఆపద వేళల్లో ఆదుకునేవారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

ఎర్ర యాదగిరితో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆత్మీయ పలకరింపు



నవతెలంగాణ-తూప్రాన్

ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు చేగుంట వాస్తవ్యులు ఎర్ర యాదగిరి మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్‌తో పాటు దళితులకు చేసిన సేవలను, త్యాగాలను, ఉద్యమ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మార్పీఎస్ ప్రారంభ సమయం నుంచి ఇప్పటివరకు ఉద్యమంలో పనిచేసిన నాయకులు, కార్యకర్తల జీవిత చరిత్రను, వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమం ద్వారా ఎమ్మార్పీఎస్ నాయకుల బాగోగులు తెలుసుకొని వారికి అండగా ఎమ్మార్పీఎస్ నాయకత్వం ఉంటుందన్నారు. దళితుల సమస్యలపై ఎప్పటికప్పుడు నిర్విరామంగా ఉద్యమం చేస్తామన్నారు. ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి, జిల్లా నాయకులు సర్గల రాములు, నాయకులు చెంది ఎల్లేష్, ఏర్పుల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

-దోమల నివారణకు మందుల పిచికారి
- పంచాయతీ కార్యదర్శి యాదగిరి



నవ తెలంగాణ - మిరుదొడ్డి

ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పంచాయతీ కార్యదర్శి యాదగిరి అన్నారు అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ప్రతి వీధి కూడా దోమల నివారణ మందు, మురికి కాలువలను శుభ్రం చేయించారు. నవ తెలంగాణలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు గ్రామంలో పూర్తిగా పారిశుధ్య పనులు వేగంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రజలు అనారోగ్య బారిన పడ్డారని విషయం తెలుసుకొని పంచాయతీ కార్యదర్శులతో పాటు వైద్య సిబ్బంది ప్రత్యేకంగా క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ పాఠశాలకు ఆదర్శ విద్యార్థి..

-అభినందించిన ఆదర్శ బోధన సిబ్బంది



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ విద్యార్థి కనగండ్ల హర్షిత్ భార్గవ రుక్మాపూర్ సైనిక్ పాఠశాలకు ఎంపికైనట్టు ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యలు హర్జీత్ కౌర్ శనివారం తెలిపారు.విద్యాలయ బోధన సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

మాదిగ దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలి

-ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు.



నవ తెలంగాణ- రాయపోల్

జులై 7వ తేదీన రవీంద్రభారతి హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగ దండోరా రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హలో మాదిగ ఛలో హైదరాబాద్‌కు ప్రతి గ్రామం నుంచి దండోరా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. రజతోత్సవ వేడుకలలో మాదిగ మృతవీరుల కుటుంబాలకు ఘన సన్మానాలు ఉంటాయని అలాగే ఉద్యమంలో భాగంగా కేసులు జైలు జీవితం అనుభవించిన నాయకులు కార్యకర్తలను కూడా సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి గ్రామం నుంచి పదిమంది చొప్పున అధిక సంఖ్యలో హాజరై రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్వాడి సెంటర్లో గ్రోత్ మేళ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు గ్రోత్ మేళా నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత, శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లల బరువు, ఎత్తు కొలతలు తీసి తల్లిదండ్రులకు తగు సూచనలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు భాగ్యమ్మ, యాకమ్మ, దుర్గలత, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్‌ల పట్టివేత

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్:

ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల రూ. 1,46,130 విలువగల గుట్కా ప్యాకెట్లను పట్టుకుని సీజ్ చేసి, వాటిని అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు.. సిద్దిపేట పట్టణంలో టి.మురళీకృష్ణ హోల్ సేల్ కిరాణా షాప్ యజమాని తెరల సాయి కృష్ణ అనే వ్యక్తి ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లను కాటన్ డబ్బాలతో హోల్ సేల్‌గా అమ్ముతున్నాడన్న సమాచారంతో వేంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులు, టూ టౌన్ పోలీసులతో కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్టు తెలిస్తే, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలన్నారు.

వీడ్కోలు ఆత్మీయ అభినందన సన్మాన సభ

హాజరైన ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం నర్మెట్ట ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన గాడిపల్లి ఉపేందర్ రెడ్డి అభినందన సన్మాన సభ శనివారం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, విశిష్ట అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా పీఆర్టీయూ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిధరశర్మ , ఇంద్రసేనారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, గౌరవ అతిథిగా మండల నోడల్ అధికారి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన విధానం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శప్రాయమన్నారు. ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్స్ నిర్వహించి ఉపాధ్యాయ లోకంలో సంతోషాన్ని నింపామని చెప్పారు. విద్యార్థుల మనోవికాసానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నర్మెట పాఠశాల పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిందని తెలిపారు. దీనిలో ఉపేందర్ రెడ్డి కృషి మరువలేనిదని ప్రశంసించారు.

విద్యార్థులకు నగదు పురస్కారం

ఉద్యోగ విరమణ పొందిన ఉపేందర్ రెడ్డి నర్మెట ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు. ఎనిమిది మంది విద్యార్థులకు రూ.5వేల చొప్పున నగదు మొత్తం రూ. 40వేలను అందించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. వారి భావి జీవితము సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది ఉపేందర్





రెడ్డితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుని ఉద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ చందన, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సెలూన్లకు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

నాయిబ్రాహ్మణుల సెలూన్ల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలనీ నాయిబ్రాహ్మణ సేవసంఘం సిద్దిపేటజిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్, ప్రధాన కార్యదర్శి కొండూరు సతీష్ కుమార్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్‌ను కలిసి నాయి బ్రాహ్మణుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాయిబ్రాహ్మణుల సెలూన్‌లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించారనీ, అయితే పలు ఎన్నికల కోడ్‌లు, ప్రభుత్వం మారడంతో మా నాయిబ్రాహ్మణుల సెలూన్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన కరెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయనీ అన్నారు. ఈ సమస్యలతో నాయిబ్రాహ్మణులు ఆందోళనకు గురవుతున్నారనీ, ఈ సమస్యను సిద్దిపేట కలెక్టర్ ద్వారా జిల్లాలోని మా నాయిబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మా నాయిబ్రాహ్మణుల విద్యుత్ బిల్లుల సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సింగిరాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు అల్పుల స్వామి, గౌరవ సలహాదారులు కొత్వాల్ కిషన్, సహాయ కార్యదర్శులు పయ్యావుల యాదగిరి, కోత్వాల్ శ్రీకాంత్ పాల్గొన్నారు..



ఫేక్ కాల్స్‌తో జాగ్రత్త

-సీపీ. డాక్టర్ బి. అనురాధ



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్:

ఫెడెక్స్ కొరియర్ ఇతర కొరియర్ పేరుతో వచ్చే ఫేక్ కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. వాటి పేర్లతో సైబర్ నేరగాళ్ల డ్రగ్స్ ఉన్నాయని, పార్సల్స్ వచ్చాయని, ఢిల్లీ నార్కోటిక్, ముంబై నార్కోటిక్ పోలీసులమని, యూనిఫాంలో వీడియో కాల్స్ చేసి డబ్బులు పంపించకపోతే కేసులు పెట్టి, జైలుకు పంపిస్తామని బెదిరిస్తారని సీపీ తెలిపారు. వారికి భయపడి ఎవరు కూడా డబ్బులు పంపించి మోసపోవద్దని, అలాంటివి ఏవైనా కాల్స్ వస్తే వెంటనే సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు.

ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి



నవతెలంగాణ-బెజ్జంకి

బెజ్జంకి మండల కేంద్రంలోని బీజేపీ కార్యలయంలో మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో బీజేపీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు, ముస్కె మహేందర్, మండల ఉపాధ్యక్షుడు కొత్తపేట రామచంద్రం, గైని రాజు, మండల కార్యదర్శి వడ్లూరి శ్రీనివాస్,బెజ్జంకి పట్టణాధ్యక్షుడు సంగా రవి, రజక సెల్ మండలాధ్యక్షుడు వడ్లూరీ సాయిలు, యువ మోర్చా అధ్యక్షుడు తూముల రమేష్ యాదవ్,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గంప రవికుమార్, మండల నాయకులు సాన వేణు, గంగుల ఎల్లం, కొడిముంజ బాయ్,చిప్పిరిషెట్టి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో సమాజంలో గుర్తింపు

-తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్



నవతెలంగాణ- రాయపోల్

విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ, గుర్తింపు లభిస్తాయని, ప్రతి ఒక్కరు చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం బేగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ వర్క్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారని అలాంటి విద్యార్థులకు సరైన ప్రోత్సాహం లభిస్తే మట్టిలో మాణిక్యాలుగా తయారవుతారన్నారు. ఇటీవల ప్రకటించిన ఐఐటీ ఫలితాలలో బేగంపేట విద్యార్థులు ఇద్దరు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. కాబట్టి విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. సంపద, హోదా ఇవ్వలేని గౌరవం విలువ చదువు ద్వారా మాత్రమే లభిస్తాయన్నారు. కాబట్టి విద్యార్థులు చదవి, ఎదగాలని సూచించారు. చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆరవ తరగతి,ఏడవ తరగతి 109 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ వర్క్ బుక్స్, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ బుక్స్ అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరం తలకొక్కుల లక్ష్మణ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలు గౌడ్, నవీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- దుబ్బాక సిఐ శ్రీనివాస్

నవతెలంగాణ - మిరుదొడ్డి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ప్రజలు, విద్యార్థులు ఉండాలని దుబ్బాక సీఐ శ్రీనివాస్, మిరుదొడ్డి ఎస్సై పరశురాం అన్నారు. శనివారం అక్బర్పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మహిళల రక్షణ ఉన్న చట్టాలను పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచన రావద్దని అన్నారు ఉన్నత చదువులు చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలి సూచించారు. గ్రామాల్లో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్





ఇలాంటి వివరాలు చెప్పవద్దని అన్నారు. తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని అన్నారు. చదువుతో ప్రతి ఒక్కరూ ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. నూతన చట్టాలు మహిళా రక్షణ కోసం పెద్దపీట వేసిందని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంచి మార్గంలో వెళ్లాలని అన్నారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని అన్నారు 18 ఏండ్లు దాటిన వారికి మాత్రమే వివాహం చేయాలని సూచించారు. లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలి లేదంటే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా గ్రామాల్లో అనుమానితులుగా కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి అండగా ఎస్ఆర్ ఫౌండేషన్

- అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.

నవ తెలంగాణ- రాయపోల్

కష్టాలలో ఉన్న పేదవారికి ఎల్లప్పుడు ఎస్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటూ.. ఆదుకోవడానికి కృషి చేస్తుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దొడ్డి మల్లేశం కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం ఎస్ఆర్ ఫౌండేషన్ వారు అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేదోడువాదోడుగా నిలిచి వారి కుటుంబాలకు తోచిన సహాయం చేయాలనే సదుద్దేశంతో ఎస్ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగానే దొడ్డి మల్లేశం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. మృతుడుకి భార్య లక్ష్మి కుమారులు పవన్ కళ్యాణ్, నితిన్ ఉన్నారు. వీరిది కడు నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు కూడా డబ్బులు లేకపోతే గ్రామస్తులు చందాలు వేసుకొని అంతక్రియలు చేశారు. కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు, టార్పాలిన్ కవర్‌తో వేసుకున్న గుడిసెలో నివాసం ఉంటున్నారు.ఇలాంటి కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే మానవత్వంతో ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున సహాయం చేశాము. ఇంకా మానవతావాదులు, నాయకులు సహృదయంతో ఈ కుటుంబానికి సహాయం చేసి ఆదుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం వీరిని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పసి నర్సింలు, ప్రభాకర్, ఎల్లం, వెంకట్, యాదగిరి, అంజి, స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

-దౌల్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి.



నవ తెలంగాణ- రాయపోల్

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదామనే సంకల్పంతో భారతీయ జనత పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌లో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని బీజేపీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సర్వుగారి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి, దొమ్మాట, గాజులపల్లి, ముత్యంపేట, ముబారస్ పూర్, మల్లేశం పల్లి, తిరుమలాపూర్ గ్రామాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ బలిదాన్ దివాస్ లో భాగంగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామాలలో మొక్కలు నాటరన్నారు. బీజేపీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ దుబ్బాక నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, బీజేవైఎం అధ్యక్షులు రాజు గౌడ్, సీనియర్ నాయకులు చందు, సూరంపల్లి నర్సింలు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, శక్తి కేంద్రం ఇంచార్జ్ భాను, బూత్ అధ్యక్షులు ఎల్లం, దుర్గారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, భాను,కరుణాకర్, మల్లేశం, రామచంద్రం గౌడ్, రమేష్, ఎల్లం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు శుభవార్త

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా మహిళా ప్రయాణికులకు సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి శుభవార్త చెప్పాడు. డీలక్స్ బస్సులో సిద్దిపేట నుంచి జేబీఎస్ లేదా జేబీఎస్ నుంచి సిద్దిపేట వరకు ప్రయాణంచేసి, బస్సు దిగేముందు తమ టికెట్ వెనకాల తమ ఫోన్ నెంబర్ రాసి, బస్సులో ఏర్పాటు చేయబడిన లక్కీ డీప్ బాక్స్‌లో వేయాలని వారికి డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి 15 రోజుల కొకసారి లక్కీ డీప్ ద్వారా ముగ్గురు మహిళలను ఎంపిక చేసి, వారికి ఒక్కొక్కరికి రూ.వేయి విలువైన చీరలు బహుమతులుగా ఇస్తామన్నారు. మహిళా ప్రయాణికులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని, సిద్దిపేట డిపో డీలక్స్ బస్సులందు మరింత సుఖంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి బహుమతులు గెలుచుకోవాలని కోరారు.